# ఆధునిక సాహిత్యం-ధోరణులు-ఉద్యమాలు

## భావ కవిత్వం

1. అస్పష్టతను కావ్య గుణంగా చేసిన కవిత్వం?

జ. భావ కవిత్వం

2. ఆత్మాశ్రయం ప్రధాన లక్షణంగా ఉన్న కవిత్వం?

జ. భావ కవిత్వం

3. ప్రణయ కవిత్వం, దేశభక్తి కవిత్వం, స్మృతి కవిత్వం అనేవి ఏ కవిత్వానికి చెందిన శాఖలు?

జ. భావ కవిత్వం

4. అచ్చమైన భావకవి, ఆంధ్రషెల్లీ అని ఎవరినంటారు?

జ. కృష్ణశాస్త్రి

5. కృష్ణశాస్త్రి పూర్తి పేరు?

జ. దేవులపల్లి కృష్ణశాస్త్రి

6. 'కృష్ణ పక్షము' అనే కావ్యాన్ని రచించింది?

జ. కృష్ణశాస్త్రి

7. కృష్ణశాస్త్రి ఊహాప్రేయసి?

జ. ఊర్వశి

8. 'ప్రవాసం' అనే ఖండ కావ్యాన్ని రాసింది?

జ. కృష్ణశాస్త్రి

9. 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నది?

జ. కృష్ణశాస్త్రి

10. 'నాకుగాదులు లేవు ఉషస్సులు లేవు' అన్న కవి?

జ. కృష్ణశాస్త్రి

11. 'పక్షినయ్యెద చిన్న ఋక్షమయ్యెదను' అని ఆలాపించిన కవి?

జ. కృష్ణశాస్త్రి

12. 'ఆకులో ఆకునై పూవులో పూవునై' అన్నది?

జ. కృష్ణశాస్త్రి

13. 'ఏను మరణించుచున్నాను, ఇటు నశించు నా కొరకు చెమ్మగిలు నయనమ్ము' అని వేదన చెందింది?

జ. కృష్ణశాస్త్రి

14. బసవరాజు అప్పారావు రచించిన కవితా సంపుటి?

జ. సెలయేటిగానం

15. 'కోకిలా! కోకిలా కూయబోకే' అన్న స్మృతిగీతం రాసింది?

జ. బసవరాజు అప్పారావు

16. 'ప్రేమించు ముక్తికై' అన్నది?

జ. బసవరాజు అప్పారావు

17. 'కొల్లాయి కట్టితేనేమి మా గాంధీ కోమటై పుట్టితేనేమి' అన్నదెవరు?

జ. బసవరాజు అప్పారావు

18. బసవరాజు అప్పారావు భార్య పేరు?

జ. రాజ్యలక్ష్మమ్మ

19. అడవి బాపిరాజు గారి ఊహా ప్రేయసి?

జ. శశికళ

20. 'వరద గోదావరి' అనే గేయాన్ని రాసింది?

జ. అడవి బాపిరాజు

21. 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్య' అన్నది?

జ. బాపిరాజు

22. 'జ్ఞానపీఠ్ అవార్డ్' పొందిన తొలి తెలుగు కవి?

జ. విశ్వనాథ సత్యనారాయణ

23. విశ్వనాథ బిరుదు?

జ. కవిసామ్రాట్

24. విశ్వనాథ వారి ఏ రచనకు జ్ఞానపీఠ్ అవార్డు వచ్చింది?

జ. రామాయణ కల్పవృక్షం

25. 'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి?

జ. విశ్వనాథ

26. విశ్వనాథ వారి స్మృతి కావ్యం?

జ. వరలక్ష్మీ త్రిశతి

27. విశ్వనాథ వారి దూత కావ్యం?

జ. శశిదూతం

28. 'కోకిలమ్మ పెళ్లి' అనే గేయకావ్యాన్ని రచించింది?

జ. విశ్వనాథ సత్యనారాయణ

29. 'గిరికుమారుని ప్రేమగీతాలు' రాసింది?

జ. విశ్వనాథ

30. 'సౌభద్రుని ప్రణయయాత్ర'ను రచించింది?

జ. నాయని సుబ్బారావు

31. 'స్మృతి కావ్యాలు' రాసింది?

జ. నాయని సుబ్బారావు

32. నాయని సుబ్బారావు ఊహా ప్రేయసి?

జ. వత్సల

33. 'మాతృ గీతాలు' అనే స్మృతి కావ్యం రాసింది?

జ. నాయని సుబ్బారావు

34. 'ఎంకి' ఎవరి ఊహాప్రేయసి?

జ. నండూరి సుబ్బారావు

35. 'గుత్తివంకాయ కూరోయ్ బావా' అన్న పాటను రాసింది?

జ. బసవరాజు అప్పారావు

36. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాది' అనే పాటను రాసింది?

జ. నండూరి సుబ్బారావు

37. 'కృషీవలుడు' ఎవరి కావ్యం?

జ. దువ్వూరి రామిరెడ్డి

38. 'నలజారమ్మ అగ్ని ప్రవేశం' ఎవరిది?

జ. దువ్వూరి రామిరెడ్డి

39. నెరసిన వెంట్రుక గురించి దువ్వూరి రచించిన కావ్యం?

జ. ఫలితకేశం

40. పుట్టపర్తి నారాయణాచార్యులు రచించిన దూత కావ్యం?

జ. మేఘదూతం

41. 'పండరి భాగవతం'ను పుట్టపర్తి ఏ ఛందస్సులో రాశాడు?

జ. ద్విపద

42. 'శివ తాండవం' ఎవరి రచన?

జ. పుట్టపర్తి

43. జంద్యాల పాపయ్యశాస్త్రి కలం పేరు?

జ. కరుణ శ్రీ

44. ఉదయ శ్రీ, విజయ శ్రీ, కరుణ శ్రీ అనే ఖండకావ్యాలు ఎవరివి?

జ. జంద్యాల పాపయ్యశాస్త్రి

45. 'పుష్పవిలాప' పద్యాలు రాసింది?

జ. జంద్యాల

46. కవితా కళానిధి' బిరుదెవరిది?

జ. జంద్యాల

47. శ్రీశ్రీ తొలి కవితా సంపుటి?

జ. ప్రభవ

48. శ్రీశ్రీ రచించిన భావకవిత్వం ఏ పేరుతో ప్రచురితమైంది?

జ. ప్రభవ

49. శ్రీశ్రీ మొదట ఏ కోవకు చెందిన కవి?

జ. భావకవి

50. భావ కవిత్వం అనే పదాన్ని మొట్టమొదటి సారిగా వాడిన కవి?

జ. గాడిచర్ల హరిసర్వోత్తమరావు

51. భావకవిత్వాన్ని దుయ్యబట్టిన వారిలో ముఖ్యులు?

జ. అక్కిరాజు ఉమాకాంతం, కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి

SAKSHI